# వ్యవసాయ విత్త వనరులు

# Sources of Agricultural Finances

❖ వ్యవసాయ ఉత్పాదకాలు కొనుగోలు చేయడానికి, వ్యవసాయ పనులు నిర్వహించడానికి అవసరమైన ద్రవ్యాన్ని **వ్యవసాయ విత్తం (Agriculture Finance)** అంటారు.

❖ ఆంధ్రప్రదేశ్ లో వివిధ వార్షిక వ్యవసాయ పరపతి ప్రణాళికా లక్ష్యాలు, పంపిణీ చేయబడిన పరపతులు :

❖ 2018-19 survey లో ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ పరపతి అధికంగా, అత్యల్పంగా పంపిణీ చేయబడిన జిల్లాలు (వరుసగా) :

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. గుంటూరు | 1 విజయనగరం |
| 2. కృష్ణా | 2. శ్రీకాకుళం |
| 3. పశ్చిమ గోదావరి | 3. విశాఖపట్నం |

❖ వ్యవసాయ పరపతి మంజూరు చేయబడే కాలం ఆధారంగా, దీనిని 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి

1. స్వల్పకాలిక పరపతి (Shorterm Credit)
2. మధ్యకాలిక పరపతి (Mediumterm Credit)
3. దీర్ఘకాలిక పరపతి (Longterm Credit)

**వ్యవసాయ పరపతి మూలాధారాలు**

❖ వ్యవసాయ పరపతిని సమకూర్చే మూలాధారాలను 2 రకాలుగా వర్గీకరిస్తారు. అవి

1. సంస్థేతర మూలాధారాలు (Non – Institutional Sources)
2. సంస్థాగత మూలాధారాలు (Institutional Sources)




❖ 2018-19 నాటికి ఆంధ్రప్రదేశ్ లో బ్యాంక్ బ్రాంచ్ లు అధికంగా, అత్యల్పంగా గల జిల్లాలు (వరుసగా)

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. తూర్పు గోదావరి | 1. విజయనగరం |
| 2. గుంటూరు | 2. శ్రీకాకుళం |
| 3. కృష్ణా | 3. కడప |

❖ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో గల ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల సంఖ్య : 3

| ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు | స్పాన్సర్ చేసిన బ్యాంకు | ప్రధాన కార్యాలయం |
|---|---|---|
| ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ (APGB) | సిండికేట్ బ్యాంక్ | కడప |
| చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ (CGGB) | ఆంధ్ర బ్యాంక్ | గుంటూరు |
| సప్తగిరి గ్రామీణ బ్యాంక్ | ఇండియన్ బ్యాంక్ | చిత్తూరు |

**సహకార పరపతి సంస్థలు (CCI)**

- సహకార వ్యవస్థకు మూల సూత్రం : **అందరికోసం ఒక్కరు, ఒక్కరి కోసం అందరు**
- ప్రపంచంలో సహకార ఉద్యమం మొదట ప్రారంభమైన దేశం : **ఇంగ్లాండ్ (19వ శతాబ్దం)**
- భారతదేశంలో సహకార ఉద్యమం ప్రారంభమైన సంవత్సరం : **1904**
- 1901 లో లార్డ్ కర్జన్ ప్రభుత్వం మాక్ డోనెల్ అధ్యక్షతన **'కరువుకాటకాల సంఘం'** ను నియమించింది.
- ఇంగ్లాండ్ సహకార ఉద్యమకారుడైన **హెండ్రీ ఉల్ఫ్** ఈ సంఘానికి ప్రధాన సలహాదారునిగా పని చేశాడు.
- 1904 మార్చి 25న ఈ సంఘం సూచన మేరకు భారతదేశంలో మొదటిసారిగా **సహకార సంఘాల చట్టం** చేశారు. ఈ చట్టం ప్రకారం 1904 లో కర్ణాటకలో భారతదేశంలో మొదటి సహకార పరపతి సంఘం ప్రారంభించబడింది.

- ❖ ఆంధ్రప్రదేశ్ లో మొదటి సహకార పరపతి సంఘం ప్రారంభించబడిన ప్రదేశం : **గుడ్ల వెల్లూరు (కృష్ణా) (1918)** ఈ సంఘాన్ని భోగరాజు పట్టాభి సీతారామయ్య స్థాపించారు.
- ❖ సంయుక్త ఆంధ్రప్రదేశ్ సహకార ఉద్యమ పిత : **వేమవరపు రామదాసు పంతులు**
- ❖ సంయుక్త ఆంధ్రప్రదేశ్ సహకార ఉద్యమ నిర్మాత : **భోగరాజు పట్టాభి సీతారామయ్య**
- ❖ మాంటెగ్ – చెమ్స్ ఫర్డ్ సంస్కరణలు (1919) లో భాగంగా సహకార వ్యవస్థను రాష్ట్రాలకు అప్పగించారు.
- ❖ 1940 వరకూ గ్రామీణ పరపతి సంఘాలు మాత్రమే ఉండి, ఇవి స్వల్ప కాలిక పరపతిని సమకూర్చేవి. వీటి కార్యకలాపాలను పర్యవేక్షించడానికి గానీ, మూలధనం సమకూర్చడానికి గానీ కేంద్ర సంస్థలు ఉండేవి కాదు. 1940 లో మరొక సహకార సంఘాల చట్టం చేయడం ద్వారా ఈ లోకాన్ని సరిదిద్దారు.
- ❖ 1950 – 51 లో వ్యవసాయ పరపతికి అవసరమైన మొత్తంలో సహకార పరపతి 3.3% మాత్రమే
- ❖ 1951 లో నియమించబడిన **అఖిల భారత గ్రామీణ పరపతి సమీక్ష కమిటీ, 1954**లో నివేదికను సమర్పిస్తూ **సహకారం విఫలమయింది కానీ సహకారం విజయవంతం కావాలి** అనే పేర్కొంది.
- ❖ 1954 లో అనంతపురం జిల్లాలోని గుంతకల్లులో **ఆంధ్రా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు** ఏర్పాటు చేయబడింది. ఇది ఆసియాలోనే మొదటి కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు. ఇది 1991 జూలైలో మూసివేయబడింది.

- మద్రాసు సహకార సంఘాల చట్టం – 1932, మద్రాసు భూమి తనఖా బ్యాంకుల చట్టం – 1934 మరియు హైదరాబాద్ సహకార సంఘాల చట్టం – 1952 లను రద్దు చేసి సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో **ఆంధ్రప్రదేశ్**
- **సహకార సంఘాల చట్టం – 1964** ను తీసుకువచ్చారు. ఈ చట్టం **1964 ఫిబ్రవరి 25**న చేయబడి **1964 ఆగస్ట్ 1** నుండి అమలులోకి వచ్చింది.

**బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం (MSCS Act)**

- MSCS – Multi – State Cooperative Societies
- భారత దేశంలో బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం మొదటిసారిగా 1942లో రూపొందించారు. ఈ చట్టాన్ని MSCS Act – 1984 ద్వారా, MSCS Act – 1984 చట్టాన్ని MSCS Act – 2002 ద్వారా పునరుద్ధరించారు.
- ఒక సహకార సంఘం యొక్క కార్యకలాపాలు మరియు వ్యవహారాలు ఒక రాష్ట్ర పరిధిని మించి ఉన్నప్పుడు ఆ సహకార సంఘం యొక్క రిజిస్ట్రేషన్ మరియు నిర్వహణ బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టం కింద నియంత్రించబడుతుంది.

**ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం (AP MACS Act) 1995**

- AP MACS Act – AP Mutually Aided Cooperative Societies Act
- 1980 లో కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని సహకార ఉద్యమం పరిస్థితిని సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణను సూచించడానికి **చౌదరి బ్రహ్మ ప్రకాష్** అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.

ఈ కమిటీ 1991 లో నివేదికను సమర్పిస్తూ ఒక Model Cooperative Act ను సూచించింది.

- ఈ Model Cooperative Act ను అనుసరించి సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో 1995 లో సహకార సంఘాల స్వయం ప్రతిపత్తి, వివాద పరిష్కారాలకు సంబంధించి AP MACS Act చేయబడింది.
- AP MACS Act 1995 జూన్ 1 నుండి అమలులోకి వచ్చింది.
- భారత దేశంలో సహకార వ్యవస్థ అభివృద్ధి కోసం జవహర్ లాల్ నెహ్రూ కృషి చేసిన కారణంగా ప్రతీ సంవత్సరం నవంబర్ 14 – 20 ల మధ్య సహకార వారోత్సవాలు (Cooperative Week) నిర్వహిస్తారు. ఈ వారోత్సవాలను NCUI నిర్వహిస్తుంది.

**<u>ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (PACS)</u>**

- PACS – Primary Agricultural Credit Society
- ఒక గ్రామంలోని 10 మంది లేదా అంతకంటే ఎక్కువమంది వ్యక్తులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు.
- ఈ సంఘాలు ప్రవేశ రుసుం, డిపాజిట్లు, వాటాలు, ఋణాల ద్వారా నిధులు సమకూర్చుకుంటాయి.
- రైతులకు ప్రత్యక్షంగా స్వల్పకాలిక, మధ్యకాలిక పరిపతిని తక్కువ వడ్డీకి ఇస్తాయి.
- ఈ పరపతి సంఘాలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నుండి తమకు కావాల్సిన నిధులను సమకూర్చుకుంటాయి.

**జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (DCCB)**

- DCCB – District Cooperative Central Bank
- సాధారణంగా ఒక జిల్లాకు ఒక కేంద్ర సహకార బ్యాంకు ఉంటుంది. అందువలన వీటిని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు అంటారు.

**రాష్ట్ర సహకార బ్యాంకులు (SCB)**

- SCB – State Cooperative Banks
- రాష్ట్రంలోని సహకార పరపతి వ్యవస్థకు రాష్ట్ర సహకార బ్యాంకు శిఖరం వంటింది.
- ఈ బ్యాంకులు డిపాజిట్లు, మూలధనం, ఋణాలు, నిల్వ నిధుల ద్వారా నిధులు సమకూర్చుకుంటాయి.
- ఈ బ్యాంకులు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు నిధులు సమకూర్చడంతోపాటు వాటిని నియంత్రించి వాటి కార్యకలాపాలను సమన్వయపరుస్తాయి.
- రాష్ట్ర సహకార బ్యాంకు నిర్వహణ మూలధనంలో 50 – 90% వరకూ NABARD నుండి ఋణాల ద్వారా సమకూర్చుకుంటుంది.
- గ్రామీణ పరపతి వ్యవస్థకు, NABARD కు రాష్ట్ర సహకార బ్యాంకులు అనుసంధానకర్తగా వ్యవహరిస్తారు.
- భారతదేశంలో గల రాష్ట్ర సహకార బ్యాంకుల సంఖ్య : 31 (29 రాష్ట్రాలు + ఢిల్లీ + పుదుచ్చేరి)

**ఆంధ్రప్రదేశ్ లో సహకార పరపతి సంస్థలు**

- ఆంధ్రప్రదేశ్ లో 2 రకాల సహకార బ్యాంకులు ఉండేవి. అవి

1. స్వల్ప కాలిక, మధ్య కాలిక ఋణాలు ఇచ్చే బ్యాంకులు (3 అంచెల విధానం)

2. దీర్ఘ కాలిక ఋణాలు ఇచ్చే బ్యాంకులు (2 అంచెల విధానం)

- 1975 లో కేంద్ర ప్రభుత్వం **R.K. హజారీ** అధ్యక్షతన సహకార పరపతి వ్యవస్థను సమీక్షించేందుకు ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ రైతులకు అందించే స్వల్పకాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘ కాలిక పరపతి అంతా ఒకే చోట లభించే విధంగా ప్రస్తుతం ఉన్న సహకార పరపతి సంస్థల నిర్మాణాన్ని మార్చి ఏగ గవాక్ష విధానం (Single Window Approach) ను ఏర్పాటు చేయాలని సూచించింది.
- 1982 లో సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ఏక గవాక్ష విధానానికి సంబంధించి మోహన్ కందా అధ్యక్షతన ఒక కమిటీ (1+3) ని నియమించింది. ఈ కమిటీలోని వారు

  అధ్యక్షుడు : **మోహన్ కందా**

  సభ్యులు : U.B. రాఘవేంద్ర రావు, S.K. అరోరా, K.R. కమలనాథన్.
- 1983 ఏప్రిల్ మోహన్ కందా కమిటీ తన నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ డెలివరీ వ్యవస్థకు ఒక పథకాన్ని రూపొందించి 1983న జూన్ 15న కేంద్ర ప్రభుత్వం మరియు NABARD కు పంపింది.
- 1985 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యొక్క పథకాన్ని క్షుణ్ణంగా పరిశీలించడానికి కె.ఆర్.అర్థనారీశ్వరన్ మరియు రిజర్వుబ్యాంకు, NABARD ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

- 1987 జనవరి 19న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం – 1964 ను సవరించింది.
- 1987 ఫిబ్రవరి లో కేంద్ర ప్రభుత్వం ఏకగవాక్ష పరపతి విధానానికి ఆమోదం తెలిపింది.
- 1987 ఏప్రిల్ 1 నుండి సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో సహకార పరపతి వ్యవస్థలో ఏకగవాక్ష విధానం అమలులోకి వచ్చింది.
- భారత దేశం సహకార పరపతి వ్యవస్థలో ఏకగవాక్ష విధానాన్ని అమలు చేసిన మొదటి రాష్ట్రం – సంయుక్త ఆంధ్ర ప్రదేశ్
- సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో ఏకగవాక్ష విధానాన్ని తొలిసారిగా 1987 లో అనంతపురం, గుంటూరు, నిజమాబాద్ జిల్లాలలో ప్రవేశపెట్టారు.
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో సహకార పరపతి వ్యవస్థలో స్వల్పకాలిక, మధ్యకాలిక మరియు దీర్ఘకాలిక పరపతికి ఒకే ఒక 3 అంచెల విధానం ఉంది.

  1. రాష్ట్ర స్థాయి – రాష్ట్ర – సహకార బ్యాంకు (SCB) (APCOB)
  2. జిల్లా స్థాయి – జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (DCCB)
  3. గ్రామ స్థాయి – ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (PACS)

**ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (PACS)**

- సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో 4465 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండేవి.
- 2004 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం సహకార పరపతి వ్యవస్థ క్షీణతకు సంబంధించి సూచనలు ఇవ్వడానికి వైద్యనాథన్ అధ్యక్షతన 7 గురు సభ్యులతో (1+6)

❖ 2005 ఫిబ్రవరి 15న వైద్యనాథన్ కమిటీ నివేదిక సమర్పిస్తూ,

❖ వైద్యనాథన్ కమిటీ సిఫారసుల మేరకు బలహీనంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలంగా ఉన్న వాటిలో విలీనం చేసి సహకార వ్యవస్థను పునర్వ్యవస్థీకరించారు.

❖ 2012 – 13 లో సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో PACS ల సంఖ్య 4465 నుండి 2949 తగ్గింది.

❖ PACS ను **బహుళ సేవా కేంద్రాలు (Multi Service Centres)** గా అభివృద్ధి చేయడానికి NABARD సహాయం చేస్తుంది. దీని ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లో గల PACS ల సంఖ్య : **2051**

❖ ఆంధ్రప్రదేశ్ లో గల (PACS) ల సంఖ్య అధికంగా, అత్యల్పంగా ఉన్న జిల్లాలు : (2018-19 )

| **అత్యధికం** | **అత్యల్పం** |
|---|---|
| 1. కృష్ణా | 1. శ్రీకాకుళం |
| 2. గుంటూరు | 2. చిత్తూరు, కడప |
| 3. కృష్ణా | 3. విజయనగరం |

❖ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను (PACS) వాటి టర్నోవర్ ఆధారంగా 3 గ్రేడులుగా విభజించవచ్చును. అవి

1. A – Grade PACS : 10 కోట్లకు పైన టర్నోవర్
2. B – Grade PACS : 5 – 10 కోట్లకు మధ్య టర్నోవర్
3. C – Grade PACS : 5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్

❖ ఆంధ్రప్రదేశ్ లో వివిధ గ్రేడ్ లో PACS సంఖ్య :

A – Grade : 279

B – Grade : 535

C – Grade : 1232

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు (APCOB) : (1963)**

- APCOB – Andhra Pradesh State Co-operative Bank Limited
- 1963 ఆగస్టు 4న సంయుక్త ఆంధ్రప్రదేశ్ లో APCOB స్థాపించబడింది.

1. పంట రుణాలతోపాటు చిన్న తరహా నీటి పారుదల, వ్యవసాయ యాంత్రీకరణ, భూమి అభివృద్ధి, కూరగాయల పెంపకం, కోళ్ల పెంపకం, చేపల పెంపకం మొదలైన వైవిధ్యంగల పెట్టుబడులకు అవసరమైన నిధులను రీఫైనాన్స్ సౌకర్యం ద్వారా అందిస్తుంది.
2. వ్యవసాయ రుణాలకు పరివర్తన చేయడం, వాయిదాలను తిరిగి నిర్ణయించడం, చెల్లింపులు వాయిదా వేయడం మొదలైన విధంగా స్థిరీకరించడానికి ఏర్పాటు చేస్తుంది.
3. చేనేత, పట్టు నేతగాళ్ళ ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా నేతగాళ్లకు రుణ సౌకర్యం అందిస్తుంది.
4. చేనేత సంఘాల సమాఖ్యకు గ్రామీణాభివృద్ధి కోసం నిధులు సమకూరుస్తుంది.
5. ఉద్యోగుల పరపతి సంఘాలకు రుణాలు అందిస్తుంది.
6. పారిశ్రామిక సహకార సంస్థలకు, సహకార రంగంలో పని చేసే ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమలకు, పంచదార కర్మాగాలకు, స్పిన్నింగ్ కర్మాగారాలకు, పాల సంఘాలకు, పాల పరిశ్రమ సమాఖ్యలకు నిధులు సమకూరుస్తుంది.
7. స్వర్ణ జయంతి గ్రామ స్వయం రోజ్ గార్ యోజన కార్యక్రమం అమలుకు, స్వయం ఉపాధి పథకాల కోసం వ్యవసాయేతర రంగానికి నిధులు సమకూరుస్తుంది.

- ప్రస్తుతం APCOB ప్రధాన కార్యాలయం గల ప్రదేశం : **విజయవాడ**
- APCOB కి విజయవాడతో పాటు అమరావతిలో 6 బ్రాంచులు, తిరుపతిలో 1 బ్రాంచ్, హైదరాబాద్ లో 1 బ్రాంచ్ కలదు.
- APCOB కి జోనల్ కార్యాలయాల సంఖ్య : 4 అవి

  1. విశాఖపట్నం 3. ఒంగోలు
  2. విజయవాడ 4. కడప

- APCOB కి ప్రస్తుత ఛైర్మన్ : **పిన్నమనేని వెంకటేశ్వరరావు**

**E-PACS (Cooperative Core Banking Solution)**

- E-PACS ప్రాజెక్టు PACS మరియు ఇతర సహకార సంఘాలను కంప్యూటరీకరించడానికి ఉద్దేశించబడింది. దీనికి కావలసిన సదుపాయాలను National Informatic Centre (NIC) సంస్థ అందిస్తుంది.
- 2015 – 16 లో పశ్చిమ గోదావరి జిల్లాలోని 5 ఎంపిక చేసిన సహకార సంఘాలలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియస్ (APSCU) : (1961)**

- 1961 లో సహకార వ్యవస్థ అభివృద్ధి కోసం APSCU ఏర్పాటు చేశారు.
- సహకార విద్య మరియు శిక్షణ అందించడంలో ఆంధ్రప్రదేశ్ లో శిఖరాగ్ర సంస్థ : APSCU
- APSCU క్రింద 4 సహకార శిక్షణా కేంద్రాలు పని చేస్తున్నాయి. అవి

  1. రాజమండ్రి 2. విజయవాడ 3. అనంతపురం 4.ప్రొద్దుటూరు

- APSCU ప్రచురించే మాస పత్రిక : **సహకార సమాచారం**

**సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు (CJFS)**

- ఆంధ్రప్రదేశ్ లో సహకార ఉమ్మడి వ్యవసాయ సంఘాలు 3 అంచెల విధానంలో పని చేస్తున్నాయి. అవి

1. ప్రాథమిక స్థాయి : 1452
2. జిల్లా స్థాయి : 13 District Federation of Cooperative Joint Farming Societies
3. రాష్ట్ర స్థాయి : 1 Andhra Pradesdh State Cooperative Joint Farming Societies Federation Ltd.

**గ్రామీణ విద్యుత సరఫరా సహకార సంఘాలు (RESCO)**

- RESCO – Rural Electricity Supply Cooperative Societies
- సమీపంలోని డిస్కంల దగ్గర పెద్ద ఎత్తున విద్యుత్ ను కొనుగోలు చేసి గృహ, పారిశ్రామిక మరియు వ్యవసాయ వినియోగదారులకు పంపిణీ చేయడమే దీని ముఖ్య లక్ష్యం.
- ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లో సహకార శాఖ ఆధ్వర్యంలో 3 RESCO లు పని చేస్తున్నాయి. అవి

1. కుప్పం RESCO (చిత్తూరు జిల్లా)
2. అనకాపల్లి RESCO (కశింకోట) (విశాఖపట్నం జిల్లా)
3. చీపురుపల్లి RESCO (విజయనగరం జిల్లా)

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటి పారుదల కార్పొరేషన్ (A.P.S.C.R.I.C.) : (1981)**

- ❖ APSCRIC – Andhra Pradesh State Cooperative Rural Irrigation Corporation
- ❖ SC, ST మరియు బలహీన వర్గాలలోని ఉపాంత రైతులు, చిన్న రైతుల కోసం బోరు బావులు మరియు ఉపరితల బావులు తవ్వడం, అదనపు నీటి పారుదల సదుపాయాలు కల్పించడం మరియు చెక్ డ్యాములను నిర్మించడం వంటి కార్యక్రమాలను చేపడుతుంది.

**సహకార న్యాయస్థానాలు (Cooperative Tribunals)**

- ❖ సహకార సంస్థలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి ఆంధ్రప్రదేశ్ లో 2 సహకార న్యాయస్థానాలను ఏర్పాటు చేశారు. అవి
  1. విజయవాడ సహకార న్యాయస్థానం (1993)
  2. విశాఖపట్నం సహకార న్యాయస్థానం (2003)
- ❖ 2016 సెప్టెంబర్ 30 నాటికి విశాఖపట్నం సహకార న్యాయస్థానాన్ని తీసివేశారు.

**కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) పథకం : (1998)**

- ❖ 1997 లో రిజర్వ్ బ్యాంక్ వ్యవసాయ పరపతి సౌకర్యాలను మెరుగుపరచడానికి సూచనలు ఇవ్వడానికి **ఆర్.వి.గుప్తా కమిటీని** నియమించింది. **1998 ఏప్రిల్** లో ఈ కమిటీ నివేదికలో కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని సూచించింది.
- ❖ **1998 ఆగస్టులో** కేంద్రప్రభుత్వం KCC పథకాన్ని ప్రారంభించింది. ఈ కార్డుల ద్వారా సహకార పరపతి సంఘాలు, వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు నుండి రైతులు పరపతిని పొందవచ్చు.

- ఈ పథకాన్ని 1998 – 99 నుండి అన్ని బ్యాంకులు అమలు చేస్తున్నాయి.
- వ్యవసాయ పరపతి యొక్క కనిష్ఠ – గరిష్ఠ పరిమితి : **రూ.5000/- - రూ.3,00,000/-**
- కార్డు చెల్లుబడి కాలం : **3 సంవత్సరాలు**
- అర్హత పొందుటకు గరిష్ట వయసు : **70 సం||లు**

**Agricultural Technology Management Agency (ATMA)**

- ATMA అనేది జిల్లా స్థాయి స్వతంత్ర సంస్థ.
- ఈ సంస్థ రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులను నిర్వహించి రైతులలో ఆత్మస్థైర్యాన్ని నింపి, వారికి వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులను తెలియజేస్తుంది.
- ఇది National Mission on Agricultural and Extension Technology (NMAET) లో సబ్ మిషన్ గా నిర్వహించబడుతుంది
- దీనికి అయ్యే ఖర్చును కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 60 : 40 నిష్పత్తిలో భరిస్తారు.

**వ్యూహాత్మక పరిశోధన మరియు విస్తరణ ప్రణాళిక (SREP)**

- SREP – Strategic Research and Extension Plan
- SREP ని తయారు చేయడం ATMA యొక్క ప్రాథమిక బాధ్యత.
- దీనిలో ఒక జిల్లాలోని వ్యవసాయ వ్యవస్థకు సంబంధించిన సమాచారం, లోపాలన సవరించడానికి గల సూచనలు ఉంటాయి.

**రాష్ట్ర విస్తరణ పని ప్రణాళిక (SEWP)**

- SEWP – State Extension Work Plan
- ప్రతి జిల్లాలోని ATMA సంస్థ వ్యూహాత్మక పరిశోధన మరియు విస్తరణ ప్రణాళిక (SREP) ఆధారంగా విస్తరణ పని ప్రణాళికను తయారు చేస్తాయి. అన్ని జిల్లాల విస్తరణ పని ప్రణాళికను కలపడం ద్వారా SEWP ని తయారు చేస్తారు.

2018-19 survey ప్రకారం

Crop Loan

Target

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. గుంటూరు | 1 విజయనగరం |

ఇచ్చింది

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. గుంటూరు | 1 విజయనగరం |

**Term loan**

Target

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. గుంటూరు | 1 విజయనగరం |

ఇచ్చింది

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. గుంటూరు | 1 విజయనగరం |

Percentage of Achivement :

| అత్యధికం | అత్యల్పం |
|---|---|
| 1. అనంతపురం | 1. కృష్ణా |